Downloaded From : http://cbseportal.com/

SAMPLE QUESTION PAPER DESIGN 2021

**089 - TELUGU TELANGANA**

10వ తరగతి మాదిరి ప్రశ్న పత్రము - 1

పార్టు - ఎ

ద్వితీయభాష – తెలుగు       మార్కులు 40       కాలము 1 ½ గం

**SECTION – A**

**1.** ఈ క్రింద ఇవ్వబడిన రెండు గద్యాంశములలో ఒకదానికి జవాబులు రాయండి. ప్రశ్నల దిగువ నీయబడిన సమాధానములలో సరియైన దానిని గుర్తించి రాయండి.

**5X1=05**

(అ) అక్కడ పన్నెండు గూడాల ప్రజలున్నారు. పెద్దలున్నారు. వారందరితో కలసి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాడు భీం. ముందు అరస్టు అయిన కుర్దూ తదితరులందరినీ విడిపించాలి. జోడెన్ ఘాట్ కేంద్రంగా ఉండాలి. తిండి ఆయుధాల ఖర్చు అన్ని గూడాలు భరించాలి. తుడుం యుద్ధ సంకేతంగా ఉపయోగించాలి. గొడ్డళ్లు, ఈటెలు, బాణాలు, వొడిసెలలు, తుపాకులు తయారు చేయాలి. జోడెన్ ఘాట్ లో సైన్యం ఉంటుంది. గ్రామాల్లో రక్షకదళాలుంటాయి. కేసులకు హాజరు కామని సర్కారుకు వార్త పంపాలి. సర్కారు భూములను మనకు ఇచ్చేవరకు పోరాటం జరుగుతదని ప్రకటించాలి. గోండు రాజ్య స్థాపనే మన లక్ష్యం. అందుకు మనం రహస్యంగా పనిచేయాలి. అని ప్రతినిధులందరూ నిర్ణయించుకున్నారు. మహదు పైకాజీని కలిసాడు. అతడు తహసీల్దారుతో మాట్లాడాడు. తహసీల్దారు హైదరాబాదులో ఉన్న డైరెక్టర్ జనరల్ ఆఫ్ రెవెన్యూ గారికి, కుర్దూ మొదలైన గోండు ముద్దాయిలపై దయ చూపితే సర్కారు గౌరవం పెరుగుతుందని లేఖ రాసాడు. కొమురం భీం మాటలు విని వాళ్ళు మోసపోయారని, మీరు కనికరించాలని అందులో పేర్కొన్నాడు. మొత్తానికి వాళ్ళు విడుదలై జోడెన్ ఘాట్ చేరుకున్నారు.

ప్రశ్నలు:

1. పై పేరాలో సమావేశం ఎవరెవరిమధ్య జరిగింది?

అ) ప్రజలు,ప్రభుత్వం       ఆ) ప్రభుత్వం, పెద్దలు

ఇ)పన్నెండుగూడాలపెద్దలు,ప్రజలు.   ఈ)పన్నెండుగూడాలపెద్దలు,ప్రభుత్వం

2. సమావేశ ప్రతినిధుల నిర్ణయం ఏమిటి?

అ) రహస్యంగా పని చేయాలి       ఆ) రహస్యంగా యుద్ధం చేయాలి

ఇ) గోండు రాజ్యం నశించాలి       ఈ) గోండు రాజ్యం స్థాపించాలి.



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

3. ప్రభుత్వానికి ఏమని సమాచారం పంపాలి?

అ) కేసులకు హాజరు కామని　　ఆ) పోరాటం ఆగదని

ఇ) గోండుల జోలికి రావద్దని　　ఈ) పై అ,ఆ సరైనవి

4. కొమురం భీం మాటలు విని మోసపోయినది ఎవరు?

అ) తహసీల్దారు　　ఆ) మహదు,పైకాజీ

ఇ) గూడెం పోద్దలు　　ఈ) ఎవరూకాదు

5. పై పేరాగ్రాఫ్ ఏవిషయాన్ని గురించి తెలుపుతున్నది?

అ) గోండు రాజ్యస్థాపనకై చేసిన ప్రయత్నం

ఆ) సర్కారుపై తిరుగుబాటు

ఇ) గోండు గూడాల పెద్దల మధ్య సమావేశం

ఈ) గోండు ముద్దాయిలను విడిచిపెట్టడం

**లేదా / OR**

(ఆ) బొంబాయిలో విదేశీ వస్త్ర బహిష్కరణ జరుగుతున్న రోజులు. ఒక వ్యాపారి ఎవరు నాకు అడ్డం వస్తారో రండి చూద్దాం అంటూ విదేశీ వస్త్రాలను కారులో వేసుకుని అమ్మకానికి బయలుదేరాడు. కాంగ్రెసు సత్యాగ్రహులు ఆ ప్రయత్నాన్ని విరమించుకోమని ఎంతగానో ప్రాధేయ పడ్డారు. అతను వినలేదు. వెంటనే ఒక యువకుడు "నీవా బట్టలు అమ్మదలచుకుంటే నామీదుగా వెళ్ళి అమ్ముకో"మని కారుకి అడ్డంగా పడుకున్నాడు. ఆ వ్యాపారి బెదరలేదు. నిజంగానే ఆ యువకుడి మీదుగా కారు పోనిచ్చాడు. ఆ యువకుణ్ణి హాస్పటల్ లో చేర్పించారు. నాలుగు గంటలు మృత్యువుతో పోరాడి అతను ప్రాణాలు విడిచాడు. అందరూ ఆ వ్యాపారి చర్యకు స్తంభించి పోయారు. యువకుడి మరణానికి పరితపించి పోయారు. ఆవ్యాపారికి ప్రభుత్వపు అండదండలు బాగా ఉన్నాయని, అందుకే అతడంత విచ్చల విడిగా దారుణానికిపాల్పడ్డాడనీ తరువాత తెలియవచ్చింది.

ఈ కథ ఇంతటితో ఆగలేదు. ఆ మర్నాడు ఆ యువకునిపై కారు నడిచిన చోట గంధ పుష్పాక్షతలు చల్లి ప్రజలు వీరావేశంతో జేజేలు కొడుతూ ఉంటే కనీసం తమ సాటి సోదరుని దుర్మరణానికి సానుభూతి చూపే అవకాశమైనా ప్రజలకివ్వకుండా పోలీసులు గుంపుల్ని చెల్లాచెదురు చేసి, లాఠీఛార్జీ చేశారు. కొందరిని అరస్టు చేశారు. స్త్రీలుకూడా పికెటింగ్ చేస్తూ ఉంటే వారిని కూడా పోలీసులు చెదరకొట్టారు.

ప్రశ్నలుః

1. సత్యాగ్రహుల విజ్ఞప్తి ఏమిటి?

అ) విదేశీ వస్త్రాలు అమ్మవద్దని　　ఆ) యువకుని పై కారు పోనివ్వద్దు అని

ఇ) వీరావేశం చూపవద్దని　　ఈ) పోలీసుల్ని కొట్టవద్దని



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

2. పై పేరాలో యువకుడు వ్యతిరేకించిన ఘట్టం ఏమిటి?

అ) సామూహిక పోరాటం. ఆ) సత్యాగ్రహం.

ఇ) విదేశీ వస్త్రాలఅమ్మకం ఈ) ఇవేవీ కాదు.

3. పోలీసులు ప్రజలను ఎందుకు చెదరకొట్టారు?

అ) వీరావేశంతో జేజేలు కొడుతూ ఉంటే ఆ) స్త్రీలు పికెటింగ్ చేస్తుంటే,

ఇ) పోలీసులకు వ్యతిరేకంగా పోరాడుతున్నందుకుఈ) పైవేవీ కాదు

4. ప్రజలకు దొరకని అవకాశం ఏమిటి?

అ) సాటి సోదరుని మరణానికి సానుభూతి చూపే అవకాశం

ఆ) విదేశీ వస్త్ర బహిష్కరణ ఉద్యమంలో పాల్గొనే అవకాశం

ఇ) పోలీసులకు వ్యతిరేకంగా పోరాడే అవకాశం

ఈ) వ్యాపారిని బెదిరించే అవకాశం

5. పై సంఘటనలో ప్రజల ప్రతిస్పందన ఏమిటి?

అ) వ్యాపారి చర్యకు స్తంభించి పోవడం

ఆ) యువకుడి మరణానికి పరితపించి పోవడం.

ఇ) గంధ పుష్పాక్షతలు చల్లి సానుభూతి చూపడం. ఈ) పైవన్నీ

**2.** ఈ క్రింద ఇవ్వబడిన రెండు గద్యాంశములలో ఒకదానికి జవాబులు రాయండి. ప్రశ్నల దిగువ నీయబడిన సమాధానములలో సరియైన దానిని గుర్తించి రాయండి. **5X1 = 05**

(అ) పైగంబర్ బక్ష్ కొడుకే ఉస్తాద్ బిస్మిల్లాఖాన్. తండ్రి అతడ్ని షహనాయి నేర్చేముందు బడికి వెళ్ళి చదువుకొమ్మని బలవంత పెట్టేవాడు. చదువుకోవటం ఇష్టంలేని బిస్మిల్లాఖాన్ కాశీలో

ఉండే తన మేనమామ అలీబక్ష్ విలాయతు దగ్గరికి పారిపోయినాడు. అలీబక్ష్ విలాయతు సంగీత సభల్లో సోలో వాయించే విద్వాంసుడే కాక, కాశీ విశ్వనాథాలయంలో షహనాయి వాయించే విద్వాంసుడు. అతడు బిస్మిల్లాఖాన్ కు ఎంతో ప్రేమతో షహనాయి వాద్య రహస్యాలు, తన జీవితంలో జరిగిన ఒక రహస్యం కూడా చెప్పినాడు. కాశీని మహా శ్మశానం అంటారు. ఆ మహాస్మశానంలో ఏమూలనో కూర్చుండి అలీబక్ష్ అర్ధరాత్రి షహనాయి సాధన చేస్తున్నాడట. ఎక్కణ్ణుంచో దివ్య పరిమళం. కళ్ళు తెరచి చూస్తే ఒక



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

భవ్యమూర్తి నిలబడి ఉన్నాడట. జటటాజూటం. ఒంటినిండా విభూతిరేఖలు, మెడనిండా,దండలకు,ముంజేతికి రుద్రాక్షమాలలు. అతడు మందహాసం చేస్తూ "వాయించు బేటా వాయించు"అని తన వేళ్ళతో షహనాయిని తాకి అదృశ్య మైనాడట.

అతడు సాక్షాత్తు బాబా విశ్వనాథుడే అని, తన షహనాయిలో అతని స్పర్శ వలన సుస్వరాలు చేరినాయని ఆనంద వివశుడై అలీబక్ష్ ఆనాటినుండి ధాటిగా వాయించడం మొదలు పెట్టినాడట. అయితే తన మేనల్లునికి ఈ ముచ్చట చెప్పి, "ఇవి దేవ రహస్యాలు.ఇట్లాంటి దివ్య అనుభూతులు ఇక్కడ చాలా జరుగుతాయి. ఒక వేళ నీకు కూడా ఇట్లాంటి అనుభవం ఎదురైతే ఎవ్వరికీ చెప్పకు. జాగ్రత్త". అని హెచ్చరించాడట.

ప్రశ్నలుః

1. దివ్య అనుభూతులు ఎక్కువగా ఎక్కడ జరుగుతాయి?
   అ) షహనాయి వాయించేటప్పుడు ఆ) కాశీనగరంలో
   ఇ) విశ్వనాథాలయంలో ఈ)సంగీత సభల్లో
2. అలీబక్ష్ విలాయతు ఎక్కడ సాధన చేసేవాడు?ఎప్పుడు?
   అ) మహాస్మశానంలో, అర్ధరాత్రి ఆ) కాశీనగరంలో, సంగీత సభల్లో
   ఇ) కాశీనగరంలో,విశ్వనాథాలయంలో ఈ)కాశీనగరంలో,అర్ధరాత్రి
3. అలీబక్ష్ కు సాక్షాత్కారం ఇచ్చిన దెవరు?
   అ) బిస్మిల్లాఖాన్ ఆ) పైగంబర్ బక్ష్
   ఇ) బాబా విశ్వనాథుడు ఈ) వీరెవరూ కాదు
4. షహనాయికి సుస్వరాలు ఎలా వచ్చాయి?
   అ) బాబా విశ్వనాథుని స్పర్శ వల్ల ఆ) అలీబక్ష్ వాయించడం వల్ల
   ఇ) బిస్మిల్లా ఖాన్ నేర్చుకోవడం వల్ల ఈ) బిస్మిల్లాఖాన్ కాశీ పారి పోవడం వల్ల
5. ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ కు షహనాయి వాద్య రహస్యాలు చెప్పింది ఎవరు?
   అ) పైగంబర్ బక్ష్ ఆ) కాశీ విశ్వనాథుడు
   ఇ) కాశీలోని మహాస్మశానం ఈ)అలీబక్ష్ విలాయతు

**లేదా / OR**

(ఆ) చెరువుకు మన బతుకుకు దగ్గరి సంబంధం ఉంది. వాననీటిని భద్రపరచుకునే చోటు చెరువు. నీరే ప్రాణాధారం అన్నారు కదా. నీరు లేకుంటే నిత్యజీవితంలో ఒక్క అడుగుకూడా ముందుకు పడదు. మన ఆహారం పండాలన్నా, వండాలన్నా నీరు కావల్సిందే. తాగడానికి


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

ఇతర అవసరాలకు నీరు లేకుంటే నడవదు. ఇల్లు కట్టాలంటే నీటితోడు అవసరం. అంటే కూటికీ, గూటికీ నీరు ఉండాల్సిందే. చెరువుంటే నీటికి కరువుండదు. ఊరిలోని బావులు, బోరుబావులు నీటితో కళకళ లాడతాయి. అన్ని వృత్తులు ఆటంకం లేకుండా సాగి పోవడానికి ఊతమిచ్చేది చెరువే. అందుకే చెరువు ఊరికి ఆదెరువు.

మేతకు వెళుతున్న పశువులు చెరువులోని నీళ్ళు తాగి తృప్తిగా ముందుకు కదులుతాయి. ఆకాశం నుండి అవని మీదకు దిగిన పక్షులు చెరువు నీటితో దప్పికను తీర్చుకుంటాయి. చిత్రవిచిత్ర విన్యాసాలతో కదిలే చేపలు మన చూపులను పక్కకు కదలనివ్వవు. మేళతాళాలతో ఊరేగింపుగా తెచ్చిన వినాయకుని నిమజ్జనం చేసేది చెరువులోనే.. రంగురంగుల పూలతో, ఆటపాటలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ముగింపు పలికేది చెరువే.. అమ్మలక్కలందరూ వచ్చి, భక్తిప్రపత్తులతో బతుకమ్మలను చెరువులో వదులుతుంటే చూడడానికి రెండు కళ్ళూ చాలవు. ఇట్లా చెరువు మనుషులకే కాదు, పశుపక్ష్యాదులకూ ప్రాణ బంధువు. అందుకే చెరువు లేని ఊరు,పరువులేని బతుకు దండుగ.

ప్రశ్నలుః

1. రోజు జీవనం ముందుకు అడుగు పడాలంటే ఏమి కావాలి?

అ) నీరు ఆ) చెరువు

ఇ) ఆహారం ఈ) పశువులు

2. చెరువుంటే ఊరు ఎలా ఉంటుంది?

అ) బావులు, బోరుబావులు నిండుతాయి ఆ) ఊరు కళకళ లాడుతుంది

ఇ) అన్ని వృత్తులు ముందుకు సాగుతాయి ఈ) పైవన్నీ సరియైనవి

3. చెరువు ప్రకృతికి ఏవిధంగా సహాయపడుతుంది?

అ) పశుపక్ష్యాదులకు దప్పిక తీరుస్తుంది. ఆ) భూగర్భ జలాలు పెంచుతుంది.

ఇ) చేపలకు ఆధారమౌతుంది. ఈ) అ,ఇ సరియైనవి

4. ఆదెరువు అంటే ఏమిటి?

అ) ఆహారం ఆ) ఆధారం

ఇ) అవసరం ఈ) అనుకూలం

5. ఈ గద్యాంశానికి సరిపడే పేరు పెట్టండి?

అ) నీరు ఆ) ప్రాణాధారం

ఇ) చెరువు ఈ) ప్రాణబంధువు


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

## SECTION – B

ఇది వ్యాకరణ విభాగము. ఈ విభాగంలో (4) ఉప విభాగాలు ఉన్నాయి. ప్రతి విభాగానికి 4 మార్కులు కేటాయించబడ్డాయి.

3. ఈ క్రింది వ్యాకరణంలో(4) నాలుగు సంధి కార్యాలకు జవాబులు రాయండి. **4X1 = 04**

<u>సూత్రము:</u> ***కర్మధారయమునందు పేదాది పదములకు ఆలుతో సంధి జరిగినప్పుడు, అకారమునకు ఉ కారము, రుగాగమును వస్తాయి.***

1. పై సూత్రము ఏ సంధికి చెందినది?

   అ) ఆమ్రేడిత సంధి. ఆ) త్రిక సంధి

   ఇ) గసడదవాదేశ సంధి ఈ) రుగాగమ సంధి

2. ఆగమము అంటే ఏమిటి?

   అ) మిత్రుని వలె వచ్చి చేరేది ఆ) శత్రువు వలె వచ్చి చేరేది

   ఇ) శత్రువు వలె రానిది ఈ) శత్రుమిత్రుల వలె వచ్చి చేరేది

3. ఈ సంధికి ఉదాహరణ ఇవ్వండి.

   అ) భక్తురాలు ఆ) బద్ధురాలు

   ఇ) అన్నీ ఈ) గుణవంతురాలు

4. ఈపదాలను కలిపి రాయండి -- కాలు+చేతులు

   అ) కాలుచేతులు ఆ) కాలుసేతులు

   ఇ) కాలులుచేతులు ఈ) కాళ్లుచేతులు

5. ఉదాహరణ ఏ సంధికి చెందినది? -- ఎవ్వారు

   అ) గసడదవాదేశ ఆ) పడ్వాది

   ఇ) ద్విరుక్త టకార ఈ) త్రిక

**4.** ఈ క్రింది పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలలో (4) నాలుగింటికి జవాబులు గుర్తించి రాయండి. **4 X1 = 04**

"ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ దీక్షంబూని సర్వం సహా"

1. ఈ పద్యపాదమునందు యతి స్థానాక్షరములు ఏవి?

   అ) 1 నుండి 11 ఆ) 1 నుండి 10

   ఇ) 1 నుండి 14 ఈ) 1 నుండి 12

2. **ఈ పాదము ఏ పద్యమునకు చెందినది?**

   అ) ఉత్పలమాల ఆ) చంపక మాల

   ఇ) శార్దూలం ఈ) మత్తేభం



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

3. శార్దూలం లో ఉండే గణాలేవి?

అ) నజభజజజర  ఆ) సభరనమయవ

ఇ) భరనభభరవ  ఈ) మసజసతతగ

4. ఈ పద్యపాదంలో అక్షరాలు ఎన్ని?

అ) 21  ఆ) 19

ఇ) 20  ఈ) 18

5. ప్రాస అంటే ఏమిటి

అ) పద్యపాదంలో మొదటి అక్షరం  ఆ) పద్యపాదంలో రెండవ అక్షరం

ఇ) పద్యపాదంలో పదియవ అక్షరం  ఈ) పద్యపాదంలో పన్నెండవ అక్షరం

**5.** ఈ క్రింద ఇవ్వబడిన సమాసాలలో (4) నాలుగింటికి జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

1. ఆనందోత్సాహాలు-----సమాసం పేరు..

అ) ద్విగు  ఆ) ద్వంద్వ

ఇ) బహువ్రీహి  ఈ) రూపక

2. దశావతారాలు -------- విగ్రహ వాక్యం..

అ) దశ అనే సంఖ్య గల అవతారాలు  ఆ) దశ అవతారాలు

ఇ) పదిసంఖ్యతోనిండినఅవతారాలు  ఈ) అవతారాలు పది

3. చక్రము పాణి యందు కలవాడు---- సమాస పదం..

అ) చక్రమే పాణి  ఆ) విష్ణువు

ఇ) చక్రపాణి  ఈ) పాణి చక్రము

4. బహువ్రీహి సమాస లక్షణం...

అ) ఉభయ పదార్థ ప్రాధాన్యము  ఆ) అన్య పదార్థ ప్రాధాన్యము

ఇ) తాద్రూప్య రూపకం  ఈ) సంఖ్యావిశేషణం

5. ద్విగుసమాస లక్షణం .....

అ) సంఖ్యావిశేషణం  ఆ) తాద్రూప్య రూపకం

ఇ) అన్య పదార్థ ప్రాధాన్యము  ఈ) ఉభయ పదార్థ ప్రాధాన్యము



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

6. ఈ క్రింది వాటిలో (4) నాలుగింటికి అడిగిన విధంగా అలంకారాలు గుర్తించండి.
**4X1 = 04**

1. ఉపమాలంకారానికి లక్షణం...

అ) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన సమానధర్మం

ఆ) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన పోలిక

ఇ) ఉపమాన సమానధర్మములకు మనోహరమైన పోలిక

ఈ) ఉపమావాచక ఉపమేయములకు మనోహరమైనపోలిక

2. అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణం...

అ) సహజ స్థితిని ఎన్నోరెట్లు ఎక్కువ చేసి చెప్పడం

ఆ) పెద్దపెద్ద మేడలు ఆకాశమును తాకవు

ఇ) భూపాలకులు పరోపకారులు

ఈ) ఆ యేనుగు నడుస్తున్నకొండ వలె ఉన్నది

3. క్రమాలంకారానికి మరో పేరు..

అ) అక్రమాలంకారం ఆ) సంఖ్యాలంకారం

ఇ) యథాసంఖ్యాలంకారం ఈ) అర్థాలంకారం

4. ఉపమానము అంటే ఏమిటి?

అ) ప్రసిద్ధ వస్తువు ఆ) ప్రస్తుత వస్తువు

ఇ) మూడవ వస్తువు ఈ) ఇవేవీ కాదు

5. సమాన ధర్మము అంటే ఏమిటి?

అ) సంగీతము వలె ఆ) చంద్ర బింబము

ఇ) ఉపమా వాచకం ఈ) ఉపమాన ఉపమేయములకు గల సమాన లక్షణం

## SECTION – C

7. ఈ క్రింది పరిచిత పద్యము చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

ఆ కంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీకంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులు గంధభోజులు శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్!


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

**ప్రశ్నలు.**

1.ఈ పద్యంలో తినడానికి అన్నం లేని వారెవరు?

అ) వ్యాసుడు  ఆ)విశ్వనాథుడు

ఇ) శిష్యులు  ఈ) పార్వతి

2. శాకాహారులు అంటే ఎవరు?

అ) పళ్ళు ఫలములు తినేవారు  ఆ)ఆకులు అలములు తినేవారు

ఇ) బిచ్చమెత్తుకొని తినేవారు  ఈ) కూరగాయలు మాత్రమే తినేవారు

3. తాపసుల్ అంటే ఎవరు?

అ) తపస్సు చేసుకునేవారు  ఆ)మునులు

ఇ) ఋషులు  ఈ) పైవారందరూ

4. పద్యం లో చెప్పబడ్డ వ్యక్తి ఎందుకు అంగలార్చినాడు?

అ) ఆకలికి తాళలేక  ఆ)బిచ్చమెత్తలేక

ఇ) భిక్ష దొరుకక  ఈ) కాశీలో తిరుగలేక

**8.** ఈ క్రింది పరిచిత గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. **5X1 = 05**

కనీస అవసరాలు తీరడం, గౌరవ ప్రదంగా బ్రతకడం ప్రజల ప్రాథమిక హక్కు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యేవి. పరాయి పాలనలో నిధుల మళ్ళింపు, పాలనా పరమైన వివక్ష వల్ల అవి తెలంగాణకు అందలేదు. అందువల్ల మూడుతరాల అణచివేతలో మగ్గిన సమాజాన్ని మళ్ళా సంక్షేమపథకాల రూపంలో ఆదుకోవడం తప్పనిసరి.

తెలంగాణకు నీటిపారుదల రంగంలో జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దడం ఒక బృహత్కార్యం. పరిపాలనా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం కూడా అవసరమే. తెలంగాణ ఒకప్పుడు దేశంగా ఉండేది. స్వీయ పరిపాలన మనకు కొత్తగాదు. అపారమైన వనరులు ఉన్నాయి. ప్రజలు కష్టించే తత్వం గలవారు. బుద్ధిబలానికి కొదవ లేదు. ఇందుకుతోడు మూడుతరాల పాటు స్వేఛ్ఛాస్వాతంత్ర్యాల కోసం పోరాడిన జాతికి వాటి విలువ తెలిసే ఉంటుంది. అందువల్ల తెలంగాణ భవిష్యత్తుపై సందేహానికి తావు లేదు. స్వతంత్ర తెలంగాణ అభివృద్ధి బాటలో పయనిస్తుంది. ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది.



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

**ప్రశ్నలు.**

1. ఎప్పుడు తెలంగాణకు సంక్షేమ పథకాలు అందలేదు?

అ) నిధుల మళ్ళింపు జరిగినప్పుడు ఆ)పాలనాపరమైన వివక్ష చూపినప్పుడు.

ఇ) స్వీయ దేశంగా ఉన్నప్పుడు ఈ) స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దాలలో.

2. మూడుతరాల సమాజము ఎందుకు అణచివేతలో మగ్గింది?

అ) పరాయి పాలన ఆ) నిధుల మళ్ళింపు,

ఇ) పాలనా పరమైన వివక్ష. ఈ) పైవన్నీ

3. తెలంగాణ పరిపాలనా రంగంలో ఏది అవసరం?

అ) భవిష్యత్తుపై సందేహాలు లేకుండడం ఆ) ప్రజలను ఆదుకోవడం

ఇ) సంస్కరణలు ప్రవేశపెట్టడం ఈ) అన్యాయాన్ని చక్కదిద్దడం

4. తెలంగాణ జాతి ఎటువంటిది?

అ) స్వేఛ్ఛాస్వాతంత్ర్యాల విలువ తెలిసినది ఆ)స్వేఛ్ఛాస్వాతంత్ర్యాల విలువ తెలియనిది.

ఇ) అణచివేతలో మగ్గినది ఈ) స్వీయరాష్ట్రం కోసం పోరాడినది

5. తెలంగాణ ప్రజలు ఎలాంటివారు?

అ) బుద్ధిబలం కొదువ గలవారు ఆ) బుద్ధిబలం కలిగి,పోరాడే తత్వంగలవారు

ఇ)ఇతరుల అణచివేతలో మగ్గిన వారు ఈ) పరాయి పాలనకు అలవాటు పడ్డవారు

**9**. ఈ క్రింది వానికి అడిగిన విధంగా స్పందించి, సరియైన జవాబులు గుర్తించి రాయండి.

**5 X 1= 05**

1) క్రింది వానికి పర్యాయపదాలు గుర్తించండి

స్నేహితులతో నిజాయితీగా ఉండాలి. ఆనిజాయితీ మనకు ఎందరో మిత్రులను సంపాదిస్తుంది. ఆ నెచ్చెలులే మనకు నిజమైన సంపద. తోపతి లేని వాడు మనిషి కాడు.

అ) స్నేహితులు,నిజాయితీ ఆ) మిత్రులు, నిజమైన సంపద

ఇ) స్నేహితులు, మిత్రులు, నెచ్చెలులు ఈ) ఇవేవీ కాదు

2) ఈక్రింది జాతీయమునకు అర్థములు గుర్తించండి

<u>పీడ వదలడం</u>

అ) నశించడం ఆ) అంతమవడం

ఇ) మరణించడం ఈ) అ,ఆలు సరియైనవి

3) ఈ క్రింది వాక్యానికి సరైన సామెతను గుర్తించండి

ఒకరి బాధ మరొకరికి సంతోషాన్ని కలిగించుట

అ) అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఆ) ఎద్దు పుండు కాకికి ముద్దు

ఇ) ఉరుము ఉరిమి మంగలం మీద పడినట్లు

ఈ) అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

**4)** ఈ క్రింది పాఠ్యాంశమునకు సరైన ప్రక్రియను గుర్తించండి

ఎవరి భాష వారికి వినసొంపు.....

అ) వచన కవిత　　　　ఆ) పురాణ కవిత

ఇ) భాషా వ్యాసం　　　　ఈ) చారిత్రక వ్యాసం

**5)** ఈ క్రింది వాక్యాలలో అర్థవంతమైన జాతీయ ప్రయోగాన్ని గుర్తించండి

అ) భారత దేశం ఆరునూరైనా శత్రువులకు తల వంచదు.

ఆ) అల్లులకు తల వంచుట పరువుతక్కువ పని.

ఇ) అనువుగాని చోట అధికుల మనరాదు.

ఈ) కరుణాహృదయంతో సమాజ సేవకు సిద్ధమవ్వాలి.

## పార్టు - బి

**మార్కులు 40**　　　　**కాలము 1 ½ గం**

10. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంగ్రహంగా జవాబులు రాయండి.　　2 X 2 = 4

1. సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారు?
2. "తెలంగాణము ఈజిప్టు వలె ప్రపంచపు అంగడి" అనడానికి కారణాలు రాయండి?
3. సామల రచనా శైలిని ప్రశంసిస్తూ రాయండి?

11. ఈ క్రింది ప్రశ్నలలో మూడింటికి సంగ్రహంగా జవాబులు రాయండి.　　3 X 2 = 6

1. నగరజీవికి తీరిక దక్కదు.కోరిక చిక్కదు అనే కవితా పంక్తులలోని వాస్తవాన్ని వివరించండి.
2. "మిత్రుడు పుస్తకం వలె మంచి దారి చూపుతాడ"ని ఎట్లా చెప్పగలరు?
3. హాలికునకు కావలసిన వసతిసౌకర్యాలు ఏవిధంగా ఉంటే అతడు సంతృప్తి చెందుతాడు?
4. పూజకు సత్యం, దయ, ఏకాగ్రత అనే పుష్పాలు అవసరం అని గ్రహించారు కదా. మరి చదువు విషయంలో ఏవేవి అవసరం అనుకుంటున్నారు?

12. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి విపులంగా జవాబు రాయండి.　　1 X 4 = 04

1. అందరు యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ అధ్యక్షత వహించడమేమిటి? అని రచయిత అనుకోవడంలో ఉద్దేశమేమై ఉంటుంది ?
2. ఈనాడు పట్టణాలలో జనాభా అదికం అవడం వల్ల కలిగే ఇబ్బందులు ఏమిటి?



Downloaded From : http://cbseportal.com/　Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/

13. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి విపులంగా జవాబు రాయండి. 1 X 4 = 04

1. కోపంవల్ల కలిగే దుష్పరిణామాలను గురించి రాయండి.
2. నేటి సమాజానికి దాతృత్వం గల వ్యక్తుల ఆవశ్యకతను తెలుపండి.

14. క్రింది పద్యాలలో ఒకదానికి అన్వయక్రమంలో ప్రతిపదార్థాలు రాయండి. 1 X 6 = 06

1. **సిరి లేకైన విభూషితుండె యయి భాసిల్లుస్ బుధుండౌదలస్**
**గురుపాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునస్**
**స్థిర సత్యోక్తి భుజంబులన్విజయముస్ చిత్తంబునస్ సన్మనో**
**హర సౌజన్యము గల్గినస్ సురభిమల్లా! నీతివాచస్పతీ!**

2. **కారే రాజులు? రాజ్యముల్ గలుగవే?గర్వోన్నతిం బొందరే?**
**వారేరీ సిరి మూట గట్టుకుని పోవంజాలిరే? భూమిపై**
**బేరైనం గలదే? శిబిప్రముఖులుం బ్రీతిస్ యశఃకాములై**
**యీరే కోర్కులు? వారలస్ మరచిరే యిక్కాలముస్ భార్గవా!**

15. ఈక్రింది ఉపవాచక ప్రశ్నలలో రెండింటికి విపులంగా జవాబు రాయండి. 2 X 4 = 08

1. వాలి సుగ్రీవుల విరోధాన్ని గురించి వివరించండి.
2. సీతారాముల కళ్యాణ వృత్తాంతాన్ని వివరించండి.
3. హనుమంతుడు సీతాన్వేషణ చేసిన కథను తెల్పండి.
4. రాముడు వానరసైన్యంతో లంకను చేరిన వృత్తాంతాన్ని రాయండి.

16. ఈ క్రింది విషయాన్ని చదివి, అర్థం చేసుకొని అడిగినట్లుగా ఒక లేఖ రాయండి.

(లేఖారచన) 1 X 4 = 4

నేటి సమాజంలో వేగంగా విస్తరిస్తున్న కరోనా(కోవిడ్ -19) వైరస్ అంటుకోకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరిస్తూ హైదరాబాదు నుండి శ్రవణ్, ఖమ్మం జిల్లా, కొత్తగూడెంలో నివసిస్తున్న తన మిత్రుడు కమలాకర్ కు రాసినట్లుగా ఒక లేఖ రాయండి.

17. ఈ క్రింది ప్రక్రియలలో ఒకదానికి జవాబు రాయండి. 1 X 4 = 04

అ) దినచర్య

రాష్ట్ర స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)లో నీవు నీమిత్రులు కలసి పర్యావరణపరిరక్షణపై చేసిన నమూనా ప్రథమ బహుమతి సాధించింది. రాష్ట్ర



Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE

Downloaded From : http://cbseportal.com/
గవర్నర్ చేతులమీదుగా బహుమతి తీసుకున్నావు. ఆనాటి రాత్రి నీ మనసులో కలిగిన భావాలను దినచర్యగా రాయండి.

ఆ) వార్తారచన (అన్ని ఆధారాలను తప్పనిసరిగా ఉపయోగించాలి.)

నీ పేరు మధూలిక. నీవు వనపర్తి జిల్లా గద్వాలలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్నావు. ఈ క్రింద ఇవ్వబడిన ఆధారాలతో నమస్తేతెలంగాణ వార్తాపత్రికకు ఒక వార్తానివేదిక రాయండి.

నేటి ఉదయం – నాలుగ రోడ్ల కూడలిలో – ప్రమాదం – హఠాత్ పరిణామానికి –తీవ్ర గాయాలతో- ఆసుపత్రికి – ముందుకి రాలేదు – సెల్ ఫోన్లలో రికార్డు – 108కి ఫోన్ చేసి – ప్రాణాలు కాపాడాను - నా వంతుగా – ఇది నా సామాజిక బాధ్యత – స్కూల్ కి ఆలస్యం – విషయం తెలిసిన ప్రిన్సిపాల్ – అభినందనలు – విద్యార్థులు తమ పరిధిలో- సామాజిక సేవ – సందేశం.

()()()()()()


Downloaded From : http://cbseportal.com/ Courtesy : CBSE